ప్రజాశక్తి

Vol. 2, no. 2

(Jan. 2, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 2

(Jan. 2, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 — 4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 2—1—47 గురువారం [సంచిక 2

బొంబాయి ఓడరేవులో 9 వేలమంది కార్మికులసమ్మె

జనవరి 13 నుంచి ప్రారంభమౌతుంది

బొంబాయి, డిసెంబరు 31

జనవరి 13 లోపున అధికారులు సంతృప్తికరంగా సమాధానం ఇవ్వకపోతే బొంబాయి రేవుకార్మికులు 9 వేలమంది సమ్మెచేస్తామని నోటీసునిచ్చారు. 1500 మందిని వుద్యోగాలనుంచి తొలగించటానికి అధికారులుచేసిన నిర్ణయమే ప్రస్తుత తగాయిదాకు మూలం, కార్మికసంఘం నెహ్రూ, ఆంగ్జీవనరాంగార్లకు తంతిపంపింది

5 వేలమంది టీచర్ల సమ్మె

ఢిల్లీరాష్ట్రంలో జనవరి 12 నుంచి

న్యూఢిల్లీ, డిసెంబరు 31

ఢిల్లీరాష్ట్రంలోని 300 పాఠశాలల్లోని 5 వేలమంది టీచర్లు జనవరి 12 వ తేదీనుండి సమ్మె చేస్తామని నోటీసునిచ్చారు. అధికజీతాలు కావాలనేది వారి ముఖ్యమైన కోరిక.

ప్రజాసేవకుడు ముస్లిం ఐనా నైజాంలో తన్నులు తప్పవు

మావిలేఖరితో షేక్ మగ్దూం సంభాషణ

గుంటూరు, డిసెంబరు 30

ఇందుమంది నైజాంవెళ్ళిన రాయబార వర్గ సభ్యులు జనాబ్ షేక్ మగ్దూం గుంటూరు వచ్చిన సందర్భంలో మావిలేఖరి అడిగిన కొన్ని ప్రశ్నలకు ఇలా జవాబు చెప్పారు:

ప్రశ్న: మీ పర్యటన అయినతరువాత నైజాం సంస్థాన పరిస్థితుల్నిగురించి మీఅభిప్రాయమేమిటి?

సమాధానం: సంస్థానంలో దేశముఖుల దౌర్జన్యాలు నాజీదౌష్ట్యాలను మరపించుతున్నాయి. మేం వెళ్ళిన గ్రామాలలో దేశముఖు జన్నపరెడ్డి ప్రతాపరెడ్డి. అతను సుమారు 60 గ్రామాలకు దేశముఖు. గ్రామగ్రామాన యితనివల్ల ప్రజలను రాక్షస కృత్యాలకు గురిచేస్తున్నారు. ఇతనిక్రింద వన్నెండువందల "రౌడీలపటాలం" ఉన్నదని రౌడీలనాయకుడు మాణిక్యాలరావు నన్ను బెదిరించాడు. మేము గ్రామాలలోనుండి పోతూ, అనేకభయానకదృశ్యాలు చూచాము. వివరీతమైన వన్నులబాధలు పడలేక మేము వెళ్ళినగ్రామాల్లో ప్రజలు ప్రతిఘటించారు.

ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రజలు బ్రతుకుతున్నారు

రౌడీల ముందు ప్రజలు ప్రాణాలు గుప్పిటలో పెట్టుకొని బ్రతుకుతున్నారు. మమ్మల్ని ముగ్గుర్ని తాళ్ళతోకట్టితీసుకపోయిఒక మిరపకాయలకొట్టులో పెట్టారు. ఆకొట్టులో మిరపకాయలు ఉండగా, దేశముఖు ఖమానుని తిట్టినందుకు ఒక రైతును ఇదివరలో 6 గంటలు నిర్బంధించారట. తరువాత అతనుపడిపోను రోజులు కృశించి చనిపోయినట్లు మాకు తెలిసింది. రివాల్వర్లు, తుపాకులు తీసుకొనివచ్చి మాపైపు గురిపెట్టి ప్రదర్శనాలు చేశారు. మా ముందే కత్తులు నూరారు. మా మెడలన వాటిని ఆడించుతూ త్రిప్పారు.

నాపక్కనున్న క్వినైన్ మందు యివ్వమని నేను అడిగాను. మాణిక్యాలరావు సరిగా క్వినైన్ముద్దంత నున్నముతెచ్చి యిచ్చారు. నేను నోట్లోవేసుకుని యిదేమిటి? అంటే తన చుట్టూవున్నవాళ్ళకు అనలు క్వినైనుయిచ్చి రుచిచూపించి "యిట్లాగే వుంటుంది. వీళ్ళ ప్రచారం" అన్నారు. 200 మంది రౌడీలు తాముందీరి మమ్మల్ని బయటికి తీసుకవచ్చారు. "ఇంతవరకు దేశముఖు కొట్టుగోపడి బ్రతికి బయటికిపోతున్నవాళ్ళను మీ ముగ్గురినే మాత్రం చూశాను." అని నాతో అన్నాడు ఒక ముస్లిం.

రౌడీ రాజ్యానికి ప్రభుత్వ రక్షణ

ప్రశ్న: యీ దేశముఖులకూ, నైజాం సంస్థానానికి సంబంధము యేమిటి?

సమాధానం: దేశముఖుల రౌడీరాజ్యం విచ్చలవిడిగా సాగిపోతూంటే వారికి రక్షణ యిస్తూవుంది ప్రభుత్వం. ప్రజలు వాళ్ళ దౌర్జన్యాలపై తిరుగుబాటుచేస్తూవుంటే, తాను మిలిటరీని పంపి ప్రజలను అణచుతూవుంది. మాపై దాడిజరిగినక్రిందటిరోజే చింతకుంట్ల గ్రామానికి 500 కు పైగా మిలిటరీవచ్చి ప్రజలనుకొట్టి కొందరినిబంధించి తీసుకొనిపోయినట్లు తెలిసింది. దేశముఖుప్రతాపరెడ్డిపెరియాల్లో 20 - 30 మంది పోలీసు సిబ్బంది వున్నారు. వారందరికి మనిషికొక్క కోడి చొప్పున పూటకు పూటకు అతనేపెట్టి పోషించుతున్నట్లు ఒక నిష్ఠాయి చెప్పాడు. వడినప్పెక్టరు మాసామాన్యం దబ్బు లాక్కున్న మాణిక్యాలరావును రక్షయించుతూవుండే అతను ఇంటివారు వార్త తెచ్చాక, అతను దురుద్దేశ్యముతో యిలా చెప్పారా?

సమాధానం: కాదుకాదు. అతనట్లా అనకోవటానికి సరిపోయిన ఘటనలు జరిగాయి. నేను నిద్ర లేచేటప్పటికే నా మిత్రులిద్దరిని బాగా కొట్టారు. అంతటితో సంతృప్తిపడి, మా ముగ్గురిని రెక్కలు విరచి తాళ్ళతో కట్టి చీకట్లో బయటికి తీసుకవచ్చారు. రామారావును తుపాకి మడమలతో మొఖంపై తీవ్రంగా మళ్ళీ కొట్టారు. మమ్మల్ని భయపెట్టటానికి సరిగ్గా వెనుకనున్నవారు తుపాకి పేల్చారు. ఊరు బయటికి పోయినతరువాత ఇట్లా రెక్కలు విరచి కట్టి తేనేను నడవలేనని నిలబడ్డాను. నాకట్ల వదులుచేశారు. వెంటనే నేను ఒకటికి వెళ్ళటానికి కూర్చున్నాను. దాపులోవున్న ప్రజలు తమపై పడతారేమోనని రౌడీలు భయపడి, ఈ సమయంలోకూడా పైకి తుపాకి పేల్చారు. మేము ఏమైపోతామోనని తహ తహలాడిపోతూన్న బంధువులు యిదంతా ఆ చీకట్లోనే మొక్కజొన్నచేనుండి చూసివుంటారు. నా వెనుకే తుపాకి పేలడం - నేను నిలబడటం-కూర్చోటం - యింతలో మళ్ళీ తుపాకి పేలడం - శోధించుకొని నన్నే కాల్చారని, పడిపోయానని అనుకొనియుంటారు. ఈ ఘటనలు జరుగుతూండగా దూరాన గుమిగూడిన ప్రజలపై లాఠీచార్జి చేసినట్లు రౌడీలు చెప్పుకుంటుండే విన్నాము.

కాంగ్రెసువాదుల పాత్ర

ప్రశ్న: అక్కడ కాంగ్రెసుపాత్రయేమిటి?

సమాధానం: మిలిటరీదాడి జరిగిపోయిన మరునాడు ప్రతిపూరూ కాంగ్రెసువాదులు వెళ్ళుతున్నారు పదేళ్ళ యిళ్ళలో బసచేస్తున్నారు. ప్రజలతో "కమ్యూనిస్టుల మాట వినబట్టే మీకీగతి పట్టింది — కాంగ్రెసులో చేరండి" అని ప్రచారం చేస్తున్నారు. పదేళ్ళు కాంగ్రెసులో చేరితేనేగాని వూరుకోవడంలేదు. ఇష్టంలేకపోయినా, ప్రజలు భీతాహంతో కాంగ్రెసులో చేరుతామంటున్నారు. కొందరు యేపరిస్థితులలోను సంఘాన్ని విడిచిపెట్టమని అంటున్నారు. మా పుట్టుపూర్వోత్తరా లడిగిన పదేలు "నేను కాంగ్రెసువాదినే" అని మాతో చెప్పారు. రౌడీనాయకుడు మాణిక్యాలరావు మొదట తరపున వచ్చారని మమ్ము ప్రశ్నించినప్పుడు "అందరి ప్రజల తరపున వచ్చాము, మమ్ము పంపినవారిలో కాంగ్రెసు, లీగప్ట, కమ్యూనిస్టులు యితర ప్రజలు అంతా వున్నారు" అని మేంచెప్పాము. "మీరుకాంగ్రెస్ వారులయితే ఆ నీచుల యిండ్లలో యెందుకు బసచేస్తారు? నేను యిక్కడ కాంగ్రెసువాణ్ణి. మా యింటికే వచ్చియుండేవారు మీరు" అని అన్నాడు.

ప్రశ్న: అక్కడి ముస్లిం ప్రజలలో అభిప్రాయమేమిటి?

సమాధానం: నేనొక ముస్లిం వుపాధ్యాయుణ్ణి కలుసుకొన్నాను. "ప్రజలు అనేక యిబ్బందులు పడడం మాట వాస్తవం. దేశముఖుల రాక్షసకృత్యాలూ నిజమే కమ్యూనిస్టులు పైకి యీ కష్టాలను యెదుర్కోడానికి ప్రజలనుకూడ గట్టుతున్నా మంటున్నారు. అంతర్గత అభిప్రాయం నైజాంపై తిరుగుబాటు చేయడానికి అనుకుంటున్నాను" అన్నాడు. "ముస్లింప్రజలు యేమంటున్నారు" అని నేను అడిగాను మా వూళ్ళో నగంమంది సంఘంలో వున్నా

లీగ్ నాయకుల్ని తిట్టారు

సమా: ముస్లింను కనుకనే నేను ప్రత్యేకంగా హీనంగా చూడబడ్డాను. ప్రజలకోసం పాటుబడేవాళ్ళు ముస్లింలేమైనా, ఇదేగతియని నేను అనుకున్నాను. ఒక రివెన్యూ యిన్స్పెక్టరు (ముస్లిం) వచ్చి నన్ను సహించరాని దుర్భాషలాడారు. "ముస్లింలీగు సమ్మెల్ని అసమాటలసందర్భంలో చెప్పితే, జిన్నాగారు పంపాడా? అని నీచంగా వాగాడు. జైలులో పెట్టి మాకందరికీ మంచినీళ్ళు లేకుండా నానా యిబ్బందులు పెట్టారు. "బ్రిటిషు ఏరియా నుంచి బద్మాష్లు వచ్చారు. ఈ సాలాలకు జాగ్రత్తగా కాపలా వేయండి" అని సబ్ ఇన్స్పెక్టరుతో సూపరింటెండెంటుచెప్పాడు. జనాబ్ అబ్దుల్ సలామ్ యం. యల్. ఎ., సయ్యద్ మహబూబ్ మొదలయిన వారు రాగానే యీ సూపరింటెండెంటే విపరీతంగా గౌరవించాడు. నన్ను బుజ్జగించుతూ టీ వగైరా మెతో ఆప్యాయంగా యిచ్చినట్లు నటించాడు.

ప్రశ్న: నిజాం ప్రభుత్వం మీరంతా కమ్యూనిస్టులేనని ప్రకటించింది. యెంతవరకు నిజము?

సమాధానం: నేను లీగరును మరొకరు కమ్యూనిస్టు. మేమెవ్వరము యే రాజకీయ పార్టీ తరపునా పోలేదు. అందరు ప్రజల తరపున నిజ పరిస్థితులను తెలుసుకోడానికి మాత్రమే వెళ్ళాము.

ప్రశ్న: రామారావుగారు నిరశన వ్రతం చేస్తున్నారట. దానిపై మీ అభిప్రాయం యేమిటి?

సమాధానం: రాయబారిని నిర్బంధించడం సహించరాని విషయం. ఆయన నిరశన వ్రతంలో వున్నందుకు నా హృదయం పరితపిస్తున్నది.

నేను ముస్లింల హితం కోరుతున్నాను

గాంధీజీ ప్రార్థనోపన్యాసం

శ్రీరాంపూర్ డిసెంబరు 30

ఢిల్లీనుండి వచ్చిన కాంగ్రెసు నాయకులు హాజరయిన డిసెంబరు 28 నాటి ప్రార్థనసభలో గాంధీజీ యిలా వుపన్యసించారు:

"కొంతమంది, కాంగ్రెసును హిందూ సంస్థ అంటున్నారు. అది పొరబాటు. ఒకరోజున హిందూమహాసభ, ముస్లింలీగుకూడ కాంగ్రెసువాదుల చేతుల్లోనే వుండేవి. కాని, ఈనాటి పరిస్థితులు వేరు.

"కాంగ్రెసునాయకులు హిందువుల క్షేమాలను రక్షించేటందుకై నా సలహా తీసుకోవటంకోసం వచ్చారని కొందరి అభిప్రాయం. వారు హిందూ-ముస్లిం సమస్యను పరిష్కరించటంలో నా సలహాకోసం వచ్చారు.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించబోతూంది మనబలాన్ని మనం సరిగ్గా ఉపయోగించుకోగలగుతే, విజయం తప్పదు మన సమస్యల్ని బ్రిటిష్‌వాళ్ళ సహాయంతో పనిలేకుండానే సాధించటానికి మననాయకులు పూనికగా పనిచేస్తున్నారు.

"నేను ముస్లిముల శ్రేయోభిలాషిగా హితకాంక్షినై వచ్చాను. ఒకరొకరిమీద సోదరప్రేమ నెలకొల్పటమే నా కార్యక్రమం."

ఆంగ్లో - అమెరికన్ విమాన బలాల కూటమి

మూడవ యుద్ధసన్నాహంలో మరొక అడుగు

వాషింగ్టన్, డిసెంబరు 31

ఆంగ్లో అమెరికన్ మిలిటరీ సమ్మేళన కార్యక్రమం మరో అడుగు ముందుకు పోయింది. విమానశాఖా నిర్వహణ, విమాన యుద్ధపద్ధతులు, వైమానిక ఆయుధాలు మొదలైన అన్నివిషయాల్లోనూ యుద్ధకాలంలో లాగానే ఇక మీదటకూడా ఒకటిగా పనిచేయడానికి బ్రిటిష్, అమెరికా యుద్ధ విమాన శాఖలు ఒడంబడిక కుదుర్చుకున్నాయని అధికార ప్రకటన జరిగింది.

ఈ ఒడంబడిక ప్రకారం ఉభయ పద్ధతుల నొకరు దాగా వంటబట్టించుకోడానికి బ్రిటిష్ వైమానికోద్యోగులు అమెరికాలోనూ, అమెరికా వైమానికోద్యోగులు బ్రిటనులోనూ విరివిగా పనిచేస్తారట.

అటంబాంబు ప్రయోగంలోకూడి బ్రిటిష్ వైమానికులకు తరిఫీదునిస్తారా అని అడిగితే బ్రిటిష్ అమెరికన్ అధికారులు అవుననికాని లేదనికాని చెప్ప నిరాకరించారు.

జర్మనీలో బ్రిటన్ అమెరికాల పన్నాగం

మాస్కో, డిసెంబరు 31

జర్మనీలో బ్రిటన్ అమెరికాలు తమతమ అధీనమండలాలను ఒకకూటమిగా ఏర్పరుచుకున్నాయి. ఈఏర్పాటు రేపటిమండి అమలులోకివస్తుంది

ఇజ్వెస్తియా దీనిని ఖండిస్తూ ఇలారాసింది "జర్మనీలో యుద్ధపరిశ్రమలను నిర్మూలించి, పరిశ్రమలపై వెనుకటి నాజీంపెత్తనాన్ని తొలగించిన తరువాత జర్మనీ నంతటినీ ఆర్థికంగా ఏకఖండంగా చూడాలని పోట్సుడం ఒడంబడికవ్వష్టంచేసింది. ఇప్పటి ఏర్పాటు ఈఒడంబడికకు పూర్తిగా విరుద్ధం. "ఆచరణలో ఈ ఒడంబడికదేనికి దారితీస్తుంది? జర్మనీ ఆర్థికజీవనం ఆంగ్లో అమెరికన్ పెట్టుబడిదారుల పెత్తనంకిందికి

దేశం లొంగిపోతే దాని ఆత్మ నశించినట్లే!

విద్యార్థి కాంగ్రెసు మహాసభలో నెహ్రూ

దేశంలో నేడు పోరాటం సాగుతూనే వుందట

ఢిల్లీ, డిసెంబరు, 31

ఈవేళ అఖిల భారత విద్యార్థి కాంగ్రెసు మహాసభలో పండిట్ నెహ్రూ క్రిందివిధంగా ఉపన్యసించారు:

"దేశంలో నేడు స్వాతంత్ర్య సాధనకై పోరాటం తీవ్రంగానే సాగుతూంది, ఈ రోజున పోరాటం మరో స్వరూపంలో ఉండవచ్చు. రేపు ఇంకొక రూపంలోకి మారవచ్చు కాని, పోరాటం మాత్రం ఆగిపోలేదు;

"మన మందరం యీ రోజున తీవ్రమైన సంఘర్షణలో ఉన్నాం. బయటి దృష్టికి వారికది స్పష్టంగా కనబడకపోవచ్చు ఏదేశమైనా దాస్యస్థితిలో ఉన్నప్పుడు, రెండే రెండు మార్గాలుంటాయి. ఒకటి: లొంగిపోవడం, రెండు: ప్రతిఘటించటం. లొంగిపోయిన దేశానికి ఆత్మ నశించిందని చెప్పవచ్చు. ప్రతిఘటన ఏరూపంలో ఉన్నప్పటికీ, ప్రజల్లో విప్లవదీక్ష ఎవతెగకుండా రగులుతూ ఉండాలి.

ముందేమి జరుగుతుందో నాకు తెలియదు

"రానున్న కొద్ది మాసాలలో ఏమి జరుగుతుందో, నేను చెప్పలేను స్వాతంత్ర్య సాధనకై ప్రజలు యేమార్గం అవలంబించవలసి యుంటుందో, నేనిప్పుడు ఊహించలేను. కాని ఒకటిమాత్రం నిజం. ఈరోజు మనం పోరాటమార్గంలో నడుస్తున్నాం.

"కాబట్టి, ఎప్పుడో పోరాటం ప్రారంభమవుతుందని ఉత్తమువుల కోసం మీ ఎదురుచూస్తూ కూర్చోవద్దు. పూర్వపు రోజుల్లో మనం ఇప్పుడెంతో వడివడంకంటే మన దేశం నేడు అనేకరెట్లు శక్తివంతం తయారైంది.

స్వాతంత్ర్యానికి ముంగిట ఉన్నాం

"మనం నేడు స్వాతంత్ర్యానికి ముంగిట ఉన్నాం. అయితే, స్వాతంత్ర్యం మనకింకా రాలేదు. వైస్రాయ్ కౌన్సిలులో ముఖ్యస్థానాన్ని సమీపించిందంటే, దాని అర్థం స్వాధీనమైపోయిందని కాదు. ఆ గోడముందు శత్రుసేనలతో తీవ్రంగా పోరాడవలసిన అవసరంకూడా ఏర్పడవచ్చు. మీరు సంఘటితంగా, ఐకమత్యంగా, వుండాలి. అది పోరాటంలో భాగమే. అన్యాయాలు మీకు ఎదుర్కొంటే, అదీ పోరాటంలో భాగమే. ఈపోరాటాన్ని మీరొక ఉన్నత స్థాయికి తీసుకపోయినప్పుడే, పోరాటం అంతిమఘట్టం ప్రారంభమవుతుంది.

అభివృద్ధి నిరోధకుల ఆటంకాలు

"నేను తాత్కాలిక ప్రభుత్వంలో పదవిలో పనిచేస్తున్నప్పటికీ, స్వాతంత్ర్య పోరాటంలో నేను పాల్గొంటూనేవున్నాను. దేశంలో అభివృద్ధినిరోధక శక్తులు విదేశీ సామ్రాజ్యవాదులతో ఎలా చేతులు కలుపుతున్నాయో మీరు చూస్తున్నారు. మన పోరాటాన్ని ఆటంకపరచాలని చూస్తున్నారు. ఇదంతా స్వాతంత్ర్యసమరంలో భాగం కాదా?

తర్వాత, విద్యార్థి కాంగ్రెసులో ఏర్పడ్డ కలతలను ఖండిస్తూ నెహ్రూ తీవ్రంగా మందలించారు.

తీవ్ర రాజకీయాల్లో పాల్గొనవద్దు!

విద్యార్థులకు కృపలానీ సలహా

సమావేశంలో ఆచార్య కృపలానీ ఉపన్యసిస్తూ, విద్యార్థులలో విద్యార్థులకు ఏర్పడ్డ కలహాలను ఖండించారు. తీవ్ర రాజకీయాల్లో విద్యార్థులు పాల్గొనటం మంచిదికాదని మందలించారు. విద్యార్థి సమస్యలమీదనే దృష్టి కేంద్రీకరించవలసిందనీ, రాజకీయాల్లో కాంగ్రెసు చెప్పినట్లు చేయవలసిందనీ సలహా యిచ్చారు. "మీరు ఇంగ్లండు విద్యార్థులను మార్గదర్శకులుగా ఉంచుకోండి పార్లమెంటు అనే రాజకీయ సంస్థలో వారికి పూర్తి విశ్వాసం ఉంది. అవసరమైనప్పుడు, వారు చర్చిల్‌వంటి అభివృద్ధినిరోధకుని కూడా దాటకుండా అనుసరించారు." అని అతను మన విద్యార్థుల్ని కూడా దేశద్రోహులతో

1947 జనవరి 2 : గురువారం

పొగాకు కనీసధరలు

ధాన్యం ధరలు

ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, డిసెంబరు 30

తూర్పు, పడమర గోదావరులు, కృష్ణా గుంటూరు, నెల్లూరు జిల్లాలలో క్రిందివిధంగా ధాన్యానికి షెడ్యూలు రేట్లు నిర్ణయిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

మార్కెటుకు 3 మైళ్ళదూరంలో గల గ్రామాలలో ధాన్యానికి గరిశ వద్దగల ఇండియల్ మణుగు 1 కి సంధికాని స్పెషల్ రకం రు 6 లు, మొదటి రకం రు 5-7-0 లు, రెండవ రకం రు 5 లు, మూడవ రకం రు 4-10-0 లు వుంటుంది.

విత్తనాల కొరత

రోజురోజుకు మితిమీరుచున్న మొఖాసాదార్ల దౌర్జన్యాలు

బొంబులూర్లో ప్రయోజనంలేని పోలీస్‌పర్యాప్తు

సూళ్ళూరుపేట : డిసెంబరు, 28

సూళ్ళూరుపేట తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి పొట్లూరి వీరరాఘవయ్యగారి క్రింది ప్రకటన చేస్తున్నారు.

డిసెంబరు 9 వ తేదీన బొంబులూరు మొఖాసాదారులు తుపాకులతోను, కర్రలతోను 25 మంది గూండాలను వెంటబెట్టుకొని మునుసూరు, వెంకట సుబ్బారావుగారి చేలో కోసిన వరిపైరు కొట్టుకుపోయారు ఈవిషయం అధికార్లకు రిపోర్టు చేయబడినది. రైతులకు రక్షణ కల్పించవలెనని జిల్లా అధికారులకు, ప్రధానికి తంతివార్తలు పంపబడ్డాయి.

నుండి రైతులను రక్షించవలెనని కాంగ్రెసు మంత్రులను కోరిన తర్వాత జిల్లా అధికారులు కూడ తమ క్రింది ఉద్యోగులు చేసే అవకతవకలను అరికట్టి ప్రజల భయాన్ని పోగొట్టాలి.

నంద్యాల తాలూకాలో నిర్బంధధాన్య సేకరణ

నంద్యాల, డిసెంబరు 26

కౌలుదార్లకు రక్షణ యివ్వాలి

శ్రీకాకుళం మునిసిపల్ ఆవరణలో రైతుల యిక్కట్లు

బ్లాక్‌మార్కెట్

కడపజిల్లా కాంగ్రెసు కమిటీ సభ్యుడూ జిల్లా బోర్డు ఎలెక్షన్‌కమిటీ సభ్యుడూ పెద్ద నూలు వ్యాపారస్థుడూ అయిన యన్. రంగప్ప తాలూకా కంపెనీ గుమాస్తాలు 18-12-46 వ తేదీన షోలాపూరునుండి 6 పెద్ద పెట్టెల దొంగనూలు తెస్తూ పట్టుబడ్డారు కాని వారి మీద ఇప్పటివరకు కేసు పెట్టలేదు.

•

నునగాల కాంగ్రెసు కమిటీ కార్యదర్శి, ఆహారకమిటీ సభ్యుడు వారణాసి వెంకటనారాయణశాస్త్రి సారాయి దొంగవ్యాపారం చేస్తుండగా 23-12-46 తేదీ రాత్రి పట్టుబడ్డారు. కాని నేటివరకు అరెస్టు చేయబడలేదు.

•


తెనుకుతాలూకా మార్టేరులో 24 వ తేదీన వడిశలేరువాస్తవ్యులు యిందుకూరి తాతయ్యరాజు, యాగలపాటి గోవిందు అనువారలు బట్టలు దొంగవ్యాపారం చేస్తుండగా 95 గజాల మిల్లుగుడ్డతో పట్టుబడ్డారు.

•

రామచంద్రపురం తాలూకా గోకవరంలో 22-12-46 వ తేదిన బత్తుల మల్లయ్య యింట్లో 10 జతల బండిచక్రాలు, మూడు యిరుసులు, 20 గ్రాండుబట్టలు మొదలైనవి పట్టుకుని, అతన్ని అరెస్టుచేశారు. అగ్గిపెట్టెల దొంగవ్యాపారం చేసే బత్తుల రామారావును కూడా పట్టుకొని అరెస్టుచేశారు.

•

నెల్లూరు నవాబుపేట బట్టలవ్యాపారస్తుడు గ్రి. సుబ్రహ్మణ్యం కొట్లో దొంగచాటుగా దాచిన మిల్లుగుడ్డ పట్టుబడింది. ఈ దొంగ వ్యాపారస్తునిపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి.



బెర్లిన్ అబద్ధాల ఫ్యాక్టరీ

సోవియట్‌పై సామ్రాజ్యవాదుల దుష్ప్రచారం

కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ 'మాస్కోలో క్రిస్టమస్ రోజులు' అంటూ బెర్లిన్ నుంచి సృష్టి చేసి ఒక వార్తను ప్రచారం చేసింది. దానిని బ్రిటీషు బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ తిరిగి అందుకుని మాస్కో వార్త అంటూ ప్రచారం చేసింది. వార్త సారాంశమిలా వుంది.

గ్రామస్థులపై కక్షతో అక్రమ అంచనాలు

యర్రగుంట్లపాడు, డిసెంబరు 27

పంటపాడైనా రిక్విజిషన్ తప్పదా?

లేగుంటపాడు, డిసెంబరు 28

ఈ సంవత్సరం నెల్లూరుజిల్లాలో కురిసిన విపరీతమైన వర్షాలవల్ల 25 సెంటు వరిధాన్యం పూర్తిగా దెబ్బతిని యకరం 1 కి 10 తూముల ధాన్యం మాత్రం పండినది. కాని కోవూరు తాలూకా సప్లయి ఆఫీసరు ఎకరం 1 కి 20 తూముల ధాన్య మివ్వమని నెంబరు పైరు వేసిన రైతులందరికీ నోటీసు లిచ్చినారు. యిది అక్రమము. కావున మార్పిడికి, కోతలకుపోను మిగతావద్దను అనగా ఎ. 1 కి 8 తూముల ధాన్యం మాత్రం రైతులనుండి సేకరించాలని జి ఆర్. చంద్రయ్యగారు వ్రాస్తున్నారు.

గుంటూరుజిల్లా ప్రజానాట్యమండలిచే ... గోపాలరాయశర్మగారు రచించిన

ఇదీ లోకం నాటక ప్రదర్శనం

చేనేత కాంగ్రెసు కార్యదర్శికి జుల్మానా

పెద్దాపురం చేనేతకాంగ్రెసు కార్యదర్శి అల్లిక చినవీరభద్రం వ్రాసిన దొంగముగ్గులు, యారన్ కంట్రోలు ఆఫీసరుకు పెద్దాపురం తాలూకా చేనేతసంఘం (ఆంధ్రశాఖ) కార్యదర్శి దొమ్మన జనపరాజుగారు చూపించినారు.

పిత్రార్జితంలో స్త్రీలకు సమానహక్కు కావాలి

బహుభార్యాత్వం నిషేధించాలి

ప్రభుత్వానికి మహజర్లు

స్త్రీలకు వారసత్వపుహక్కు, విడాకుల హక్కు కల్పించవలెననీ, బహుభార్యాత్వం నిషేధిస్తూ చట్టం తీసుకురావలెనని ఏలూరు తాలూకాలోని పొళ్ళ మొదలైన 7 గ్రామాల నుంచి 600 మంది ప్రభుత్వానికి మహజర్లు పంపారు. శ్రీమతి అచ్చే అనసూయ మొదలైనవారు పైచట్టాల అవసరాన్ని గురించి ఆగ్రామాల్లో ప్రబోధంచేశారు.

★

సత్తెనపల్లితాలూకా రెంటచింతల గ్రామం నుంచి స్త్రీలకు ఆస్తిహక్కు ఏర్పరచాలనీ, విడాకులచట్టం తీసుకురావాలనీ కోరుతూ 80 మంది ప్రభుత్వానికి మహజరు పంపారు.

ఆంధ్రరాష్ట్ర మహిళా మహాసభ

చిలువూరులో, ఫిబ్రవరి 15, 16 తేదీల్లో

బెజవాడ, డిసెంబరు 29

ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘం ఆర్గనైజింగ్ కమిటీ డాక్టరు అచ్చమాంబగారి అధ్యక్షతను నిన్న బెజవాడలో సమావేశమైంది. రాష్ట్ర మహిళా మహాసభను ఫిబ్రవరి 15, 16 తేదీల్లో తెనాలి తాలూకా చిలువూరులో జరుపుటకు నిర్ణయిస్తూ సభానిర్వహణకై డాక్టరు అచ్చమాంబ, మాణికొండ సూర్యావతి, కాట్రగడ్డ హనుమాయమ్మ, మోటూరి ఉదయం, వెల్లంకి అన్నపూర్ణమ్మ, దుర్గా హనుమాయమ్మ, చి రాజమ్మ గార్లతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు.

మహాసభ సందర్భంలో ప్రసూతి-శిశుపోషణ, ఆహారం-ఆరోగ్యం, మన దేశంలోనూ-ఇతర దేశాల్లోనూ మహిళా ఉద్యమాలు, మహిళా ఉద్యమంలోని ప్రముఖుల-వారి జీవితచరిత్రలు మొదలైనవాటిని తెలియచేసే చిత్ర ప్రదర్శనమూ, శిశు ప్రదర్శనమూ, వాగ్వాద పోటీలూ ఏర్పాటుచేయాలని కూడ నిర్ణయించారు.

శిశు ప్రదర్శనంలో పాల్గొనే పిల్లలు 3 మాసాలనుండి సంవత్సరంలోపు వయస్సు కలిగి, చర్మవ్యాధులవగైరా ఇబ్బందిలేకుండా వుండాలని కూడ తీర్మానించారు.

సోడా, నీలిమందు, బొగ్గు సప్లయి చేయాలి

బందరుతాలూకా రజకమహాసభ

పెడన, డిసెంబరు 29

బందరు తాలూకా రజక మహాసభ పెడనలో 25 తేదీన జరిగింది. శ్రీ కోలమూడి వెంకట్రామయ్యగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రామయ్యగారు సభను ప్రారంభించారు.

ప్రభుత్వం బొగ్గు, సబ్బు, సోడా, నీలిమందు, యిస్త్రీపెట్టెలు వగైరా కొనుక్కోటానికి రజకులకు ధనసహాయం చేయాలనీ రజక విద్యార్థులకు హాస్టల్ నిర్మించాలనీ సభలో తీర్మానించారు.

పెద్దాపురం రజక జనసంఘం

పెద్దాపురం, డిసెంబరు 25

పెద్దాపురం రజకజన సేవాసంఘం శ్రీ కేశవరపు కామరాజుగారి అధ్యక్షతను 23 వ తేదీన సమావేశమైంది.

జోహార్లు

గన్నవరం తాలూకా, కపిలేశ్వరపురం గ్రామస్తుడు కామ్రేడ్ కొల్లిపర శేషగిరిరావు 25-12-46 వ తేదీన అర్ధరాత్రివేళ దుర్మార్గుల కత్తిపోట్లకు గురియై చనిపోయారు.

సింధియా కార్మికులను బెదిరించుటకై యజమానులకు పోలీసుల సాయం

కార్మికులను చీల్చుటకై కుట్రలు

విశాఖపట్నం, డిసెంబరు 30

సింధియా కార్మికుల కమమధ్య ఎన్ని తీవ్ర రాజకీయ భేదాలున్నప్పటికీ, గత సెప్టెంబరులో జరిగిన సమ్మెలో అందరూ పాల్గొన్నారు. ఈ ఐక్యతను దెబ్బగొట్టడానికి యజమానులు కాంగ్రెసు కార్మికసంఘ నాయకులతో సంప్రతించి రాజీ చేసుకున్నారు. ఈ రాజీలోనే కార్మికుల్లో కార్మికులకు తగాదాలు పెట్టే విషబీజాలున్నాయి. ఆ సంగతి పాపం కాంగ్రెసు కార్మికనాయకులు గుర్తించలేకపోయారు.

"నిపుణులగు కార్మికులకు మార్చినెల నుండి యింక్రిమెంటు ఇచ్చుటకు, నిపుణులు కానివారికి సెప్టెంబరునుండి ఇచ్చుటకును" రాజీ షరతుల్లోవుంది. నిపుణులుకానివారికి కూడ మార్చినుండి యిచ్చినట్లయితే ఒక్కొక్కనికి ఆరునెల్ల ముదరా సుమారు రూ 50/- లు వస్తుంది. ఈ మొత్తం సుమారు 60 వేలు 50 వేల రూపాయలు మిగలాలి, కార్మికుల్లో చీలికలు పెట్టాలి అని యజమానులు యోచించి యీ కుట్రపన్నారు.

27-12-46 తేదీన కూలీలు, హెల్పర్లు రమారమి 1000 మంది ఉదయమే ఆఫీసు వద్దకు వెళ్ళి యజమానిరాకకై ఎదురుచూస్తూ కూర్చున్నారు.

కెమికల్ వర్కుషాపులో కార్మికునకు ప్రమాదం

బందరు, డిసెంబరు 28

ఆంధ్రాసైంటిఫిక్ కంపెనీ బ్రాంచిఅయిన నేషనల్ కెమికల్ వర్కుషాపులో యీనెల 21 వ తేదీ రాత్రి 11-30 గం॥ కొల్లి వీరరాఘవయ్య అనేవ్యక్తి పనిచేస్తూ సలసలా కాగుతున్న సొల్యూషన్ డ్రమ్‌లో పడిపోయినాడు. ఎదురొమ్ము దగ్గరనుండి క్రిందివరకూ కాలిపోయింది. చాలా ప్రమాదమైన స్థితిలోవున్నారు. ఆరాత్రే 1 గం॥కు గవర్నమెంటు హాస్పిటల్‌లో చేర్పినారు. ఈ సంగతి ఎవరికీ తెలియకుండా వుండాలని మేనేజిమెంటువారు విశ్వప్రయత్నం చేస్తున్నారు.

వర్కుషాపులో కార్మికులు ప్రమాదకరమైన యాసిడ్స్‌తో పనిచేయాల్సివుంటుంది. పనిచేసే కార్మికులకు ఎటువంటిరక్షణలు లేవు. ప్రతి సం॥రం కార్మికులు ఇదేవిధంగా ప్రమాదాలకు గురి అవుతున్నారు.

భీమవరం రైల్వేస్టాఫ్‌కు గుడ్డల యిబ్బంది

భీమవరం, డిసెంబరు 20

"భీమవరం రైల్వే స్టాఫుకు కోటా బట్టలు యిచ్చేందుకు భీమవరంలో కలవర్తి వెంకటరత్నం, కునెట్టి నాగభూషణంగార్ల కొట్లు ఏర్పాటుచేశారు. కాని, ఎనిమిది మాసాలనుంచి రైల్వేస్టాపుకు బట్టలే దొరకటంలేదు. కోటా రాగానే పైషాపులవద్దకువెళ్ళి అడిగితే "వారిదగ్గర తెచ్చుకోండనిఫీరు, వీరు దగ్గర తెచ్చుకోండని వారూ" అవుతూ గుడ్డ ఇవ్వటమేలేదు. రైల్వే స్టాఫులో 200 మంది పనివారుండే, మొహమాటస్తులకు ఏ పదిమందికో యిచ్చివుంటారు. ప్రభుత్వం తగు చర్యతీసుకొని రైల్వే స్టాపుకు గుడ్డ సప్లయి చేయించాలని విన్నవించుతూ 50 మంది రైల్వేపనివారు ఒక మహజరు పంపారు.

వెట్టిచాకిరిని నిర్మూలించాలి

మోపూరు పరిసర గ్రామాల రైతు-కూలీల తీర్మానం

నార్త్‌మోపూరు, డిసెంబరు 23

నెల్లూరుజిల్లా నార్త్‌మోపూరు పరిసర గ్రామాల ప్రాథమిక రైతుసంఘ సభ్యుల సమావేశం నిన్న నార్త్‌ఆములూరులో జరిగింది షేక్ కాలేషాగారు అధ్యక్షత వహించారు. కాగొల్లు, తలమంచి, బీరగుంట, మోపూరు గ్రామాలనుండి 100 మంది ప్రతినిధులు వచ్చారు.

ఆచంటలో టైలర్సుకు వృత్తిపన్ను

ఆచంట, డిసెంబరు 29

ఆంధ్ర అభ్యుదయ రచయితల మహాసభ

మద్రాసులో జనవరి 18, 19 లలో

మద్రాసు, డిసెంబరు 20

నాల్గవ ఆంధ్ర అభ్యుదయ రచయితల మహాసభ జనవరి 18, 19 తేదీల్లో మద్రాసులో జరుగుతుంది. న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారుగారు సభకు అధ్యక్షత వహిస్తారు.

శ్రీ వింజమూరి గోవిందరాజాచారిగారు అధ్యక్షులుగనూ, మోటుపల్లి రామానుజరావు నాయుడుగారు ఉపాధ్యక్షులుగనూ, దర్శి సుబ్రహ్మణ్యంగారు కోశాధికారిగనూ, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నార్ల వెంకటేశ్వరరావు, కొడవటిగంటి కుటుంబరావుగార్లు కార్యదర్శులుగనూ, నీలంరాజు వెంకటశేషయ్య, పిలకా నరసింహమూర్తి, తాపీ ధర్మారావు, జి. వి. సుబ్బారావుగార్లు సభ్యులుగనూ ఆహ్వానసంఘం ఏర్పడింది.

బియ్యం కొరత

బందరు రేషన్‌షాపుల్లో

బందరు, డిసెంబరు 28

బందరు రేషనింగు షాపుల్లో బియ్యం కొరకై ప్రజలు అల్లాడిపోతున్నారు. వారంరోజులకు యివ్వాలసిన బియ్యం మూడురోజులకు మాత్రమే యిస్తున్నారు. అదేమని అడిగితే "స్టాకులేదు — తరువాత యిస్తాము" అంటున్నారు. ఆ యిచ్చేబియ్యమైనా తినడానికిపనికిరాకుండా ఎర్రగామక్కవాసన వేస్తున్నాయి. ఈబియ్యంతో బందరు ప్రజానీకం కడుపునొప్పి, విరోచనాలతో నానా అవస్థలపడుతున్నారు. వెంటనే తగిన స్టాకును నిల్వచేసి తినేటందుకు యోగ్యమైన బియ్యం ప్రజలకు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

మోదుమూడి శ్రీహరిరావు,

కార్యదర్శి, బందరు కమ్యూనిస్టు కమిటీ.

ఉప్పుగుండూరు డిపోలో

ఉప్పుగుండూరు, డిసెంబరు 29

మద్రాసుప్రభుత్వం బియ్యంరేషను పెంచినప్పటికీ ఉప్పుగుండూరు రేషన్‌షాపులో బియ్యం సరిగా యివ్వటంలేదు. ఆహారకమిటీ ప్రెసిడెంటుకు చెప్పితే నిర్లక్ష్యంగా సమాధానంచెప్పారు పై అధికారులు యీ విషయమై విచారించి బియ్యం సరిగా సప్లయి చేయించాలి.

జాలాది వెంకటకృష్ణయ్య,

కార్యదర్శి, గ్రామ రైతుసంఘం.

అమ్మనబ్రోలు ఫిర్కాలో

అమ్మనబ్రోలు, డిసెంబరు 26

అమ్మనబ్రోలు ఫిర్కాలో ఇప్పటికి వారం రోజులక్రితమే రేషన్ డిపోలలో బియ్యం అయిపోయాయి. ప్రజలు బియ్యంలేక నానా యిబ్బందులు పడుతున్నారు. సముద్రప్రాంతంలో కొన్ని కుటుంబాలు పస్తులు గూడా వుంటున్నాయి. రోజురోజుకూ పరిస్థితులు తీవ్రమయ్యేలాగా కనబడుతున్నాయి. కాబట్టి ప్రభుత్వం శ్రద్ధతీసుకొని వెంటనే రేషన్ డిపోలకు బియ్యం తెప్పించి సప్లయిచేయవలసినదిగా కోరుచున్నాను.

— బి. గరటయ్య

రేషన్‌కార్డుల పంపకం వెంటనే చేయించాలి

దేశపాత్రునిపాలెం : డిసెంబరు, 24

ఈ సంవత్సరం అనకాపల్లి తాలూకా, దేశపాత్రునిపాలెం గ్రామాన అదునులో వర్షాలు లేక రైతులందరు పంటనష్టము పొందారు. ఈ పరిస్థితులలో, రైతు తన కుటుంబాలను పోషించడం కష్టంగా ఉంది.

మద్రాస్ రేడియోప్రోగ్రాం

వీసా లక్ష్మణరావుగారు రచించిన జముకులకథ 'కన్యక' ప్రదర్శన 5-1-47 సా॥ గం॥ 6-30 అధికారికంగా

ఆంధ్ర ప్రజా నాట్యమండలి తరపున

మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

మాదినేని వెంకటేశ్వరరావు

పట్టంశెట్టి ఉమామహేశ్వరరావు

లేఖలు

వ్యాపారస్తులతో సప్లై ఆఫీసరులాలూచీ

డిపోలకు తడిసిన బియ్యం సప్లయి

కావలితాలూకా సప్లయి ఆఫీసరు నిరంకుశత్వం

కావలి, డిసెంబరు

యస్. సుబ్బారావు,

ప్రెసిడెంటు

గ్రంధాలయాలకు విరాళాలు

కస్తూరి కుటుంబరావు,

కార్యదర్శి,

గుంటూరు మండల గ్రంధాలయ సంఘం

కల్పించడంలేదు

నిజమైన ఆటం కంట్రోలు లేకుండా చేయాలని అమెరికా

పరమాణు ఉపసంఘంలో గ్రోమికో ఖండన

న్యూయార్కు, డిసెంబరు 30

ఈవేళ పరమాణు ఉపసంఘంలో పరమాణు శక్తి కంట్రోలు విషయంలో మిత్రరాజ్యాలన్నీ సంతకం చేయవలసిన ఒడంబడికను గురించి అమెరికా ప్లాను అభిప్రాయ చర్చకు వచ్చింది. ఆ ప్లాను:

1. పరమాణుశక్తి శాంతియుత కార్యక్రమాలకే వినియోగించ బడేటట్లు చూడ్డానికి ఒక అంతర్జాతీయ కంట్రోలు సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

2. ఈ సంస్థకు వీటో సూత్రం వర్తించకూడదు.

3. కంట్రోలుకు, తనిఖీకి ఏ ప్రభుత్వం కూడా, వీటో అధికారం ద్వారా గాని మరే విధంగా గాని ఆటంకాలు కలిగించకూడదు.

4. ఇప్పుడు తయారై ఉన్న అటంబాంబులను ధ్వంసం చేయడం గురించి ఈ ఒడంబడిక తగిన ఏర్పాటు చేయాలి. ఈ ఒడంబడిక షరతులను ఎవరైనా మీరితే శిక్షించడం ఎలాగో కూడా స్పష్టపరచాలి.

5. షరతులను మీరినవారు శిక్షార్హులని ఈ ఒడంబడిక నిర్ణయించాలి.

వెనుకటి అమెరికా ప్లానులాగా, దీనికి ఏమీ తేడాలేదు. అటంబాంబు నిర్మాణ రహస్యం అమెరికా గుత్తసొమ్ముగానే ఉంటుంది. అటంబాంబు విషయాన్ని అల్పితంగా పేర్కొనలేదు. అంతర్జాతీయ కంట్రోలు సంఘానికి అధికారం ఈ ప్లాను ఏమీ ఇవ్వడంలేదు. పైగా భద్రతా సంఘానికైనా తగిన చర్య తీసుకొనే అవకాశం ఉంటుందా అంటే, వీటో సూత్రాన్ని నిషేధించి అదీ లేకుండా చేస్తూంది.

"వీటో విషయంలో అమెరికా ప్లానులోని ఉద్దేశం మిత్రరాజ్య ప్రణాళికను మార్చాలనే" అని గ్రోమికో అన్నాడు.

తరువాత బ్రిటిషు ప్రతినిధి సర్ అలెగ్జాండర్ కాడొగన్ మాట్లాడుతూ అమెరికా ప్లానును తు.చ. తప్పకుండా బలపరిచాడు. హాలెండు, ఆస్ట్రేలియా, బ్రెజిల్, కనడా, ఈజిప్టు ప్రతినిధులూ, ఫ్రెంచి ప్రతినిధి కూడా దానిని బలపరిచాడు.

ఆప్లానును వోటుకు పెట్టగా సోవియటు, పోలెండులు వోటింగులో పాల్గొనలేదు. మిగిలిన పదిదేశాలూ అమెరికా ప్లానుకు అనుకూలంగా వోటుచేశాయి.

తరువాత అమెరికా ప్లానులాగా, దీనికి ... మిత్రులందరికీ ఏకమైన సంబంధం ... సంక్రమించదు. వీటో సూత్రాన్ని తొలగించి, తన కీలుబొమ్మల సంఖ్యాబలంద్వారా ఆ సంస్థలపై పెత్తనం చలాయించాలని అమెరికా ఎన్నాగం.

మిత్రరాజ్య ప్రణాళికకు విరుద్ధమని గ్రోమికో

అందువల్లనే ఈవేళ చర్చలో సోవియట్ ప్రతినిధి గ్రోమికో ఈ ప్లానును తీవ్రంగా ఖండించాడు.

"అమెరికా ప్రతినిధి బెర్నార్డ్ బరూచ్ తెచ్చిపెట్టిన ప్లాను మిత్రరాజ్య ప్రణాళికకు విరుద్ధం. ముఖ్యంగా వీటో సూత్రాన్ని రద్దుచేయాలనుకోవడం ఈ ప్రణాళికకు భంగకరం.

"ఈ ప్లాను ఇంత లోపభూయిష్ఠమయినప్పటికీ, దీనిని చర్చించడానికి సోవియటురు అంగీకారమే. ఈలోపాలను సవరించి దీనిని మిత్రరాజ్యసమితి మహాసభ నిర్ణయాలకు, మిత్రరాజ్య ప్రణాళికకు అనుగుణంగా చేయాలని సోవియటు కోరుతూంది.

మిత్రరాజ్యమహాసభ నిర్ణయం

"ఆయుధ విసర్జన, కంట్రోలును గురించి భద్రతాసంఘం వెంటనే తగినచర్యలు తీసుకోవాలని డిసెంబరు 14న మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. అటంబాంబు మొదలైన భయంకర ఆయుధాలను నిషేధించడం తక్షణ కర్తవ్యమనికూడా పై తీర్మానం స్పష్టంచేసింది. దీనినిబట్టి అటంబాంబు మొదలైన ఆయుధాల విషయాన్ని గురించీ, అటంశక్తి, ఇతర ఆయుధాల కంట్రోలుకు ఒక అంతర్జాతీయ సంస్థను నియమించడం గురించీ, పరమాణు ఉపసంఘం భద్రతా సంఘానికి వెంటనే స్పష్టమైన సూచనలు చేయవలసి ఉంది.

"అమెరికా ప్లాను ఈ కర్తవ్యాన్ని నెరవేర్చడంలేదు.

"ఈ ప్లానులో పేర్కొన్న అంతర్జాతీయ కంట్రోలు సంఘానికి నిజమయిన కంట్రోలు ...

బీడీ కార్మికులపై యజమాని దౌర్జన్యాలు

వేటపాలెంలో 18 కార్మికుల అరెస్టు

వేటపాలెం, డిసెంబరు 31

బీడీకార్మికుల కొందరు కలిసి సహకార పద్ధతులపై క్రాంతిబీడీ కంపెనీ వేటపాలెంలో స్థాపించారు. ఈ బీడీలు నాణ్యంగా వుండుట వల్ల వీటికి మార్కెటులో మంచి డిమాండు వుంది. ఇది చూచి చాణా బీడీ యజమాని సయ్యద్ మీరాసాహెబ్ ఓర్వలేకపోయాడు.

తన బీడీ ధరను తగ్గించుట, కార్మికులను కొట్టించుట, పోలీసులచే వీరిని బెదిరించుట మొదలగు మార్గాలు అవలంబించాడు.

ఈనెల 28న క్రాంతిబీడీ కంపెనీకి చెందిన 33 కార్మికులను రౌడీలచే నిర్దాక్షిణ్యంగా కొట్టించాడు. మహమ్మద్ ఖాశీ అనే కుర్రవాడికి చెయ్యి విరిగిపోయి హాస్పిటల్లో ఇప్పుడు వున్నాడు.

29న క్రాంతిబీడీ పేట్రను అబ్దుల్ ఖాదర్‌నుకూడా కొట్టారు.

ఈవిషయమై అంతా పోలీసు అధికారులకు, ఒంగోలు సర్కిలిన్స్పెక్టరుకు కార్మికులు రిపోర్టుచేశారు.

రౌడీలను అరెస్టుచేయుటకు బదులుగా కార్మికులనే 18 మంది 29న అరెస్టు చేయడం.

గ్రీసులో గెరిల్లా పోరాట విస్తరణ

ఏథెన్సు, డిసెంబరు 31

గ్రీసులో ఫాసిస్టువ్యతిరేక గెరిల్లాపోరాటం ఇంతవరకు ఉత్తర ప్రాంతాల్లోనే సాగుతూ ఉండింది. ఈ మధ్య టర్కీ సరిహద్దు ప్రాంతాలకు, దక్షిణప్రదేశాలకుకూడా వ్యాపించింది.

ఇప్పుడు మధ్యగ్రీసులో కూడా గెరిల్లా పోరాటం రగులుకుంది. రాజధాని నగరమయిన ఏథెన్సుకు వాయువ్యంగా వందమైళ్ళ దూరంలో హైపాటి అనే నగరాన్ని నిన్నను గెరిల్లాసేనలు స్వాధీనం చేసుకున్నాయి.

గ్రీకు ఫాసిస్టు ప్రభుత్వం అక్కడికి హుటాహుటిగా కొత్తసేనలను పంపుతూంది.

హైపాటికి పడమట పదిమైళ్ళ దూరంలో ఉన్న లామియా అనే నగరంవద్ద ఇప్పుడు తీవ్రపోరాటం జరుగుతూంది.

"మతకలహాల లోపాల్లోనే వాళ్ళకి మతిపోయింది. మనదేశంలో వున్న వేరు వేరు జాతులు తమ విజ్ఞానాన్ని ..., అన్యోన్యానుకూలమైన రాజ్యాంగం తయారు చేసుకోవాలి. మనకున్న విభేదాలను ఒకరినొకరు సదుకోవడం ద్వారా తీర్చుకోగలమనుకోవడం మూర్ఖత్వం."

అమెరికా పీడ వదలి పోవాలి

చైనాలో విద్యార్థి ప్రదర్శనలు

షాంగై, డిసెంబరు 31

నిన్న పీపింగ్‌లో ఒక అమెరికా సైనికుడు, అహంకారంకొద్దీ, ఒక 20 ఏళ్ళ చైనా కాలేజీ విద్యార్థినిని మానభంగం చేశాడు. చైనాలో అమెరికా జోక్యంతో అసలేరగిలి పోతున్న విద్యార్థి లోకానికి ఈ దారుణం మరింతకోపకారణమైంది. వెంటనే పీపింగ్‌లో బ్రహ్మాండమైన విద్యార్థి ప్రదర్శనలు జరిగాయి.

ఆ ప్రదర్శనలు ఈవేళ షాంగైకి వ్యాపించాయి. రెండు చోట్లా యూనివర్సిటీ, ప్రభుత్వ అధికారులు విద్యార్థులను వారించబోయారు. కాని విద్యార్థులు ఆగలేదు. విద్యార్థులు తమ యూనివర్సిటీ బస్సులలో ఊరేగుతూ "అమెరికా సేనలు చైనాను వదలిపోవాలి." "చైనా పట్ల అమెరికా తన వైఖరి మార్చుకోవాలి." "సోదరులారా, ఇలాంటి రాక్షసత్వాన్నెదుర్కోడానికి ప్రజలందరూ ఏకంకావాలి." అని నినాదాలిచ్చారు.

స్వాతంత్ర్య సాధనకై ప్రజల్ని ఐక్యపర్చుటకే కమ్యూనిస్టుల లక్ష్యం

తెనాలితాలూకా కమ్యూనిస్టుసభ

తెనాలి, డిసెంబరు 30

తెనాలి తాలూకా కమ్యూనిస్టుపార్టీసభ్యుల ద్వితీయ మహాసభ నిన్న, మొన్న జాగర్లమూడిలో జరిగింది. మొదటిరోజు సమావేశానికి తాలూకా వ్యవసాయకూలీఅధ్యక్షులు కామ్రేడ్ గుమ్మడి దేవదానుగారు, రెండవనాటి సమావేశానికి అభ్యుదయకవి కామ్రేడ్ బొర్లిముంత శివరామకృష్ణగారు అధ్యక్షత వహించారు.

ప్రజాసేవచేస్తూ అకాల మృత్యువాతబడ్డ కామ్రేడ్ "పసుపులేటి" వెంకటేశ్వరరావు పేర సభాస్థలానికి సింహద్వారం యేర్పాటు చేయబడింది. ముమ్మరమైన పనిరోజులలో వ్యవధి తక్కువయినప్పటికీ 39 గ్రామాల నుండి 220 మంది ప్రతినిధులుగా వచ్చారు.

తాలూకా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ కంఠంనేని కోటేశ్వరరావుగారు, 1943 నుంచి ఇప్పటివరకు తాలూకా కమిటీ నిర్వర్తించిన కార్యక్రమాన్ని సమీక్షచేస్తూ పార్టీసభ్యుల అచంచల కార్యదీక్షవల్ల 48 గ్రామాల్లో బలమైన ప్రజా ఉద్యమాలు నిర్మించగల్గామన్నారు.

తర్వాత గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి కామ్రేడ్ యం. హనుమంతరావుగారు ఇలా మాట్లాడారు. "భారత స్వాతంత్ర్య సంపాదనకై కమ్యూనిస్టుపార్టీ నిర్వర్తిస్తున్న కార్యక్రమంలో అన్ని పార్టీల ప్రజలను కలుపుకుపోవటమే ప్రధానం. యుద్ధానంతరం అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీల ఐక్యకృషివల్ల ప్రజాప్రభుత్వాలు యేర్పడ్డాయి. మన భారతదేశంలోని విప్లవ వాతావరణాన్ని ప్రతి కమ్యూనిస్టుపార్టీసభ్యుడూ చక్కగా అర్థంచేసుకోవాలి. కార్యాంగంనుంచి పైనుంచి సూచనలకోసం ఎదురుచూడకుండా స్వతంత్రించి ముందుకు నడిచే శక్తి సంపాదించాలి. మట్టిలోనుంచి మహావీరుల్ని ఉత్పత్తిచేయాలి. ప్రజాపుద్యమాలు ఒకరు తెచ్చేవికావనీ, అవి ఎవరికోసమూ ఆగవనీ తెలుసుకోవాలి. ఎప్పటికప్పుడు ప్రజాసమస్యల పరిష్కారానికై నాయకత్వం వహించి నడపాలి" అన్నారు.

మంత్రులు శాసనసభకు బాధ్యులవాలి జాగీర్దార్ల పద్ధతి నిర్మూలించబడాలి

సంస్థాన ప్రజా మహాసభ ఉపసంఘ ప్రణాళిక

ఢిల్లీ, డిసెంబరు 31

అఖిలభారత సంస్థాన ప్రజామహాసభచే నియమింపబడ్డ నిపుణులసంఘం, యీక్రింది సూత్రాలతో బాధ్యతాయుత పరిపాలన సంస్థానాలలో ఏర్పడాలని తెలియజేస్తూంది.

1. ప్రజలకు ప్రాథమిక హక్కులన్నీ యివ్వాలి. స్వతంత్ర న్యాయస్థానాలు వాటిని రక్షించే బాధ్యత తీసుకోవాలి. ఈ న్యాయస్థానాలు ఫెడరల్‌కోర్టుకు లోబడి ఉండాలి.

2. శాసనసభలు ఎన్నికలద్వారా ఏర్పడాలి. వాటికి మంత్రులు లోబడి పనిచేయాలి.

3. ప్రజలందరికీ వయోజన వోటింగు హక్కు ఇవ్వాలి.

4. సంయుక్త నియోజక వర్గాలద్వారా ఎన్నికలు జరగాలి. స్త్రీలకు, హరిజనులకు, కార్మికులకు, తదితర మైనారిటీ వర్గాలకు కొన్ని సీట్లు రిజర్వుచేయాలి.

5. న్యాయస్థానాలు, ఆడిట్ డిపార్టుమెంటు స్వతంత్రంగా ఉండాలి.

6. సంస్థానాధీశుని రాబడి నిర్ణయింపబడాలి.

7. ఒక్కొక్క సంస్థానాధీశునికి, లేదా గ్రూపులుగా ఏర్పడ్డ సంస్థానాలకు ఆదాయం, రాష్ట్ర గవర్నర్ల కిస్తున్న జీతంకంటె ఎక్కువవుండకూడదు. లేదా, మొత్తం ఆదాయంలో 100 కి 5 మించివుండకూడదు.

8. సంస్థానాధీశునికి ప్రత్యేకమైన భూములు సొంతఆస్తిగా ఉండకూడదు.

9. జాగీర్దార్లపద్ధతి, జమీందార్ల పద్ధతిరద్దు కావాలి. వారికి న్యాయమైన పరిహారం ఇచ్చిన తర్వాతనే రద్దుచేయాలి.

10. కార్యనిర్వాహకశాఖ, న్యాయశాఖ నుంచి వేరుచేయబడాలి.

పౌరసత్వహక్కులు రక్షింపబడాలి

భారత మహిళాసభ తీర్మానం

అకోలా, డిసెంబరు 31

అఖిలభారత మహిళా మహాసభలో నేడు పౌరసత్వహక్కుల తీర్మానంమీద చర్చ జరిగింది. మిలిటరీ, పోలీసుశాఖలు స్వేచ్ఛగా ప్రజలపై లాఠీచార్జీలు చెయ్యడాన్నీ, కాల్పులు సాగించడాన్నీ ఖండిస్తూ, వెంటనే అనధికారసంఘంద్వారా విచారణ జరిపించాలనీ, ఆ కమిటీలో స్త్రీలనుకూడా వెయ్యాలనీ, రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయాలనీ, అన్ని రాజకీయాభిప్రాయాలప్రకటనకు చట్టంద్వారా రక్షణవుండాలనీ, కోరుతూ శ్రీమతి కమలాకాంత్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

అత్యధిక సంఖ్యాకుల వోట్లతో తీర్మానం ఆమోదించబడింది.

రాజ్యాంగసభ సర్వస్వతంత్రంగా వ్యవహరించాలనీ, అని పార్టీల ప్రతినిధులూ అందులో త్వరలోనే పాల్గొనగలరు తారనీ, భారతదేశానికి స్వతంత్ర ప్రజాతంత్ర ప్రణాళికను తయారు చేయ గలుగుతారనీ ఆశిస్తూ మరొక తీర్మానం ప్రవేశపెట్టారు. ప్రజల యిష్టానికి వ్యతిరేకం నిర్బంధంగా గ్రూపులను గ్రూపులలో చేర్చడాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానానికి సవరణ ప్రతిపాదింపబడింది.

శ్రీమతి కమలాదేవి సవరణను ఎదిరించి మాట్లాడింది. సవరణ ఓడిపోయింది.

శ్రీమతి హజ్రాబీగంప్రవేశపెట్టిన జమీందారీ విధానాన్ని రద్దుచేయాలనే తీర్మానం ఆమోదించబడింది.

దక్షిణాఫ్రికా భారతీయులను గురించీ, గోవా సత్యాగ్రహంమీద, ఇంకా ఇతర విషయాలమీద తీర్మానాలు చేయబడినాక మహాసభ ముగిసింది.

ఆత్మరక్షణకు ప్రజలే పూనుకోవాలి

బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెసుతీర్మానం

కలకత్తా, డిసెంబరు 31

ఆరేళ్ళతర్వాత బెంగాల్‌రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేడు సమావేశమై కొత్త సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకొంది.

ఆత్మరక్షణకై శాంతికోరే ప్రజలంతా నిర్మాణయుక్తంగావాలనీ, ప్రభుత్వసహాయం మీద ఆధారపడి లాభంలేదని, అందుచే ప్రజలే ఆత్మరక్షణకు తయారుకావాలనీ కోరుతూ ఒక తీర్మానం చేశారు.

మతోద్రేకాలవలన బెంగాలులో కలిగిన దుర్ఘటనలను సర్దుబాటుకై గాంధీజీ చేస్తూన్న కృషిని అభినందించారు. మత సామరస్యానికై కాంగ్రెసువాదులంతా కృషిచెయ్యాలని తీర్మానించారు.

రాష్ట్రకమిటీ సభ్యులు 530 మందిలో 400 మంది సభకు హాజరయ్యారు.

మతకలహాలవలన బేధాలు తీరవు

అగర్తలా, డిసెంబరు, 31

బెంగాల్ ప్రధాని సురావర్దీ తనకు పురవాసులు సమర్పించిన స్వాగతపత్రానికిసమాధానం ఇస్తూ ఇలా చెప్పారు.

మందుల ధరలపై కంట్రోల్ వుండదు!

మద్రాస్ ప్రభుత్వప్రకటన

మద్రాసు, డిసెంబరు 30

1945 వ సంవత్సరపు 'డ్రగ్‌కంట్రోల్ ఆర్డరును' 1947 జనవరి ఒకటవతేదీనుంచి రద్దుచేస్తూ మద్రాసుప్రభుత్వం ప్రకటించింది.

మందులమీద ఇక కంట్రోలు వుండవలసిన అవసరంలేదని ప్రభుత్వానికి తోచిందట.

విప్లవం ద్వారానే బర్మా స్వాతంత్ర్యం

రంగూన్, డిసెంబరు 30

విశాలబర్మాపార్టీ నాయకుడు డాక్టరు యు. బామా బ్రిటిష్ ప్రభుత్వప్రకటనను తనపార్టీ నిరాకరించుతూందని ప్రకటించాడు. బర్మాస్వాతంత్ర్యం బర్మీయుల విప్లవంద్వారానే సాధ్యమౌతుందని ఆపార్టీ ప్రధానకార్యాలయంనుంచి వెలువడిన ప్రకటన తెలుపుతూంది. వలసదేశాల అంగీకారంతో తమ పెత్తనం చలాయించాలనే సిద్ధాంతాన్ని రెండవ ప్రపంచ యుద్ధానంతరం సామ్రాజ్యవాద సరుకారులు అవలంబిస్తూ ...



END OF ISSUE